
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రీబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం శ్రీ సత్యసాయి 5
ఆదివారం 26 జూలై 2026



# మహారాజ్ శ్రీ శ్రీ ఏకలవ్య జయంతి ఉత్సవాలు

అనంతపురం, జులై 25 (అనంత ప్రభ)

అనంతపురం ఈ రోజు తొలి ఏకాదశి అంటే ఎరుకుల ఆరాధ్య దైవం ఏకలవ్య జయంతి సందర్భంగా పట్టణంలో ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ సభ్యులు పి. వెంకటప్ప ఆర్. యమ్

ఓ. హేమలత గారు ఫైర్ స్టేషన్ డీస్పీ. లింగమయ్య గారు గారు విచ్చేసారు"లి

మహారాజ్ శ్రీశ్రీ ఏకలవ్య చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులు అర్పించి జై ఏకలవ్య జై గిరిజన నినాదాలు చేయడం జరిగింది....

"ఈ సందర్భంగా వెంకటప్ప గారు మాట్లాడుతూ"...

రాష్ట్ర కూటమి ప్రభుత్వం నుంచి గిరిజనులకు రావాల్సిన సంక్షేమ పథకాలు అధికారులు సక్రమంగా అందజేయాలని తెలియజేశారు అదేవిధంగా ఏకలవ్య జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రకటించే విధంగా, అలాగే అనంతపురంలో ఏకలవ్య విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది....

ఈ సందర్భంగా సాకే వీరాంజనేయులు మాట్లాడుతూ

ఈ జయంతి కార్యక్రమానికి ఒక్క పిలుపుతో రాజకీయ పార్టీలకు, మతాలకు, ప్రాంతాలకు, అతీతంగా తరలివచ్చిన గిరిజన సంఘాల నాయకులకు గిరిజన సోదరీ సోదరీమణులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది అదేవిధంగా

ప్రతి సంవత్సరం ఆషాడమాసం తొలి ఏకాదశి రోజున ఆదిమూలపురుషుడు, ఎరుకల జాతి ఆరాధ్య దైవం, విలువిద్యలో మేటి గొప్ప త్యాగశీలి యోధుడు అయినటువంటి శ్రీశ్రీ మహారాజ్ ఏకలవ్య జయంతి కార్యక్రమాన్ని జరుపుకోవడం ఆనవాయితుగా వస్తుంది,, దేశవ్యాప్తంగా ఉన్నటువంటి కులస్తులందరూ ఒక తాటిపైకి వచ్చి ప్రతి గ్రామాల్లోనూ ప్రతి మండల స్థాయి జిల్లా స్థాయిలోనూ ఈ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకుంటారు ప్రస-్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఎరుకుల కులస్తులందరూ లక్షలాదిగా జనాభా ఉన్నారు ప్రతి కులంలోనూ ఒక దైవమున్నట్టుగా మా కులానికి ఏకలవ్యుడే ఆరాధ్య దైవం అలాంటి యోధుడు జయంతి కార్యక్రమాన్ని వచ్చే సంవత్సరం నుంచి అధికారికంగా జరుపుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వాలు అవకాశం కల్పించాలని అదేవిధంగా అనంతపురం నడిబొడ్డున ఏకలవ్యుని విగ్రహ ఏర్పాటుకు స్థలం



కేటాయించి విగ్రహం ఏర్పాటుకు కృషి చేయాలని ప్రభుత్వాలను కోరుచున్నాము...

ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు గారు మా గిరిజనులను పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాడు, అదేవిధంగా విదేశీ విద్యకు తోడ్పాటు అందిస్తున్నాడు, గురుకుల పాఠశాలను పెంచి మంచి విద్యను అందిస్తూ ,మంచి బోధన సిబ్బందిని ఇచ్చి, హాస్టల్లో మౌలిక వసతులు పెంచి, నాణ్యమైన భోజనం అందిస్తూ, గిరిజన విద్యార్థిని విద్యార్థులను అన్ని విధాలుగా అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారు.. అదేవిధంగా గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయి, తల్లికి వందనం పథకం ద్వారా ఎంతో మంది గిరిజనుల విద్యార్థిని విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పించారు,,అదేవిధంగా కుల వృత్తులు చేసుకునే వారికి సబ్సిడీ రుణాల ద్వారా రుణాలు అందించాలని కోరుచున్నాము....

ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు సాకే చిరంజీవిగారు, సాకే ఉమామహేశ్వరి గారు, గాయత్రి గారు, ఆనంద్, శ్రీరాములు, నాగరాజు, గుజ్జల శివ, గుజ్జుల ముత్యాలమ్మ, సాకే గోవిందు హరి శివ శంకర్ నాయక్, మల్లికార్జున నాయక్ గిరిజన మహిళలు ఎరుకల కులస్తులు గిరిజన విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రామగిరి మండలం కే.జీ.కుంటలో సీసీ రోడ్డును ప్రారంభించిన సునీత
## తల్లికి వందనం లబ్ధిదారులతో ఎమ్మెల్యే సునీత భేటి



రాప్తాడు, జులై 25 (అనంత ప్రభ)

తల్లికి వందనం పథకం అందరికీ అందడంతో.. ప్రతి విద్యార్థి ఇంటా ఆనందం కనిపిస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం కే.జీ.కుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఆమె ప్రారంభించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు టీడీపీ నాయకులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. గ్రామ సమీపంలోని కే.జీ.కుంట రోడ్డు నుంచి అక్కమ్మ అమ్మవార్ల దేవస్థానం వరకు 20 లక్షల ఉపాధిహామీ నిధులతో నిర్మించిన సి.సి రోడ్డును అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం వెంకటాపురం గ్రామంలో తల్లికి వందనం లబ్ధిదారులతో ఆత్మీయ భేటి నిర్వహించారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు బడికి వెళ్తున్నారు.. వారికి తల్లికి వందనం పథకం అందిందా అని ఆరా తీశారు. వెంకటాపురం గ్రామానికి చెంది లక్ష్మి, సాలక్క అనే మహిళలు తమకు నలుగురు పిల్లలు చొప్పున ఉన్నారని.. వారికి ఒక్కొక్కరికి 13వేల చొప్పున 52వేల రూపాయలు అందిందన్నారు. అలాగే ముగ్గురు, ఇద్దరు పిల్లలు ఉన్న వారు సైతం తమకు 26వేలు, 39వేలు అందిందని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఓ వైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమం రెండూ కొనసాగుతున్నాయన్నారు. ఇప్పటికే రాప్తాడు నియోజకవర్గంలో ఈ రెండేళ్లలో రికార్డు స్థాయిలో రోడ్ల నిర్మాణాలు జరిగాయన్నారు. ఇక సంక్షేమ పథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా అందిస్తున్నామన్నారు. తల్లికి వందనం ఈ రోజు ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా.. అందరికీ అందిందని విద్యార్థుల తల్లిదండ్రులు దీనిపై ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం చేస్తున్న ఈ మంచిని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటున్న ప్రభుత్వం ఇది అని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై 28 న ర్యాలీ

--విద్యార్థి, నిరుద్యోగులకు మోసం చేస్తున్న ప్రభుత్వం
--డీఎస్సీ నియామకాల్లో అవినీతి, అక్రమాలు
--వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే.చంద్రశేఖర్

అనంత జూలై 25 (అనంత ప్రభ)

అనంత జిల్లా కేంద్రంలోని నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అధ్యక్షతన విద్యార్థి యువత ర్యాలీ పోస్టర్లను శనివారం రోజున జిల్లా కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఈనెల 28న నిరుద్యోగ యువత విద్యార్థులను కలుపుకొని వైఎస్ఆర్సిపి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించనున్నట్లు సాకే. చంద్రశేఖర్ తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరుతో విద్యార్థి, నిరుద్యోగ యువత అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వైసీపీ య-ువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే. చంద్రశేఖర్ అన్నారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేసినట్టే.. రాష్ట్రంలో డీఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని సాకే చంద్ర డిమాండ్ చేశారు. అలాగే డీఎస్సీ నియామకాల్లో జరిగిన స్కాంపై సీబీఐ దర్యాప్తు.. ఫీజురీయింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలి..నిరుద్యోగులకు భృతి చెల్లించడంతో పాటు నీట్ అక్రమాలపై విద్యార్థుల ఆందోళనలకు సంఘీభావంగా ర్యాలీ చేపట్టనున్నట్లు చెప్పారు. ఈనెల 28వ తేదీన అనంతపురంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి సప్తగిరి సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లి మానవహారంగా నిరసన తెలియజేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాక మెరిట్ జాబితా విడుదల చేయకుండానే పోస్టులు భర్తీ చేశారని, స్పోర్ట్స్ కోటాలో అనర్హులకు ఉద్యోగాలు వచ్చాయని ఆరోపించారు. ఫీజురీయింబర్స్‌మెంట్ రాకపోవడంతో విద్యార్థులు,



వారి తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నికలకు ముందు నిరుద్యోగ భృతి రూ.3 వేలు ఇస్తామని చెప్పి.. రెండేళ్లయినా ఒక్కరికీ ఇవ్వలేదన్నారు. డీఎస్సీ నియామకాలపై సీబీఐ దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో దగాపడ్డ యువత, విద్యార్థుల కోసం చేస్తున్న ఆందోళనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మద్దిరెడ్డి, నరేంద్ర, విద్యార్థి విభాగం నగర అధ్యక్షుడు కైలాష్, యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి మారుతి నాయుడు, రాష్ట్ర కార్యదర్శి రాజేష్, జిల్లా ఉపాధ్యక్షుడు దాదాఖలందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్నాథ్‌రెడ్డి, మణికంఠ, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకే మహేష్, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్, బీసీ సెల్ రాష్ట్ర సెక్రటరీ హరి, యువజన విభాగం నగర ఉపాధ్యక్షుడు ఉదయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వంశీ, జిల్లా కార్యదర్శి సూర్య, నగర ప్రధాన కార్యదర్శి మసూద్, నాయకులు అబ్బాస్, సాయి కృష్ణ, సాహిల్, నగేష్, మనోజ్, ఖాదర్, సోషల్ మీడియా నగర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## టీ టైమ్ విత్ స్టూడెంట్స్ । యువత స్వరమే మన బలం....!

అనంతపురం, జులై 25 (అనంత ప్రభ)

అనంతపురం ఈరోజు రాప్తాడు మాజీ వై. ఎస్. ఆర్. పార్టీ నాయకులు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో

శ్రీ కృష్ణ దేవరాయలు యూనివర్సిటీ నందు (ఎస్. కే. యు.) మరియు రాప్తాడు నియోజకవర్గానికి చెందిన విద్యార్థులు, యువతతో కలిసి మాజీ ఎమ్మెల్యే, రాప్తాడు నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గారు "టీ టైమ్ విత్ స్టూడెంట్స్" కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులు, యువతతో ప్రకాష్ రెడ్డి గారు ఆత్మీయంగా ముఖాముఖి సమావేశమై, రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిస్థితులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యా సమస్యలు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ఉపాధి అవకాశాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉన్నత విద్య, పోటీ పరీక్షలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.

విద్యార్థులు తమ అభిప్రాయాలు, సమస్యలు, ప్రభుత్వంపై ఉన్న ఆశలు, సూచనలను నేరుగా ప్రకాష్ రెడ్డి గారితో పంచుకోగా, ప్రతి సమస్యను ఓపికగా విన్న ఆయన, వాటి పరిష్కారం కోసం పార్టీ తరఫున నిరంతరం పోరాడుతామని భరోసా ఇచ్చారు. విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకోవడం, వారి భవిష్యత్తుకు అవసరమైన చర్యలపై సూచనలు స్వీకరించడం ఈ



సమావేశం ప్రధాన ఉద్దేశ్యంగా సాగింది.

అనంతరం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్న నిరసన కార్యక్రమంలో విద్యార్థులు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. డీఎస్సీ నిర్వహణలో చోటుచేసుకున్న అక్రమాలు, నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలు, నిరుద్యోగ భృతి అమలు, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల వంటి సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## మీడియా ప్రేరణతో ఘనంగా ప్లాస్టిక్ రహిత అనంతపురం ర్యాలీ

అనంతపురం, జులై 25 (అనంత ప్రభ)

సమాజంలో ప్లాస్టిక్ నిర్మూలనపై మరింత అవగాహన కల్పించాలన్న సంకల్పంతో, మీడియా మిత్రుల ప్రేరణ, ప్రోత్సాహం మరియు సంపూర్ణ సహకారంతో మధు సుధన్ రెడ్డి ఆధ్వర్యంలో "ప్లాస్టిక్ రహిత అనంతపురం" అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా నిర్వాహకుడు మధు సుధన్ రెడ్డి మాట్లాడుతూ, "ఈ కార్యక్రమం నిర్వహించాలనే ఆలోచనకు అసలు ప్రేరణ మీడియా మిత్రులే. సమాజంలో మంచి మార్పు కోసం ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తూ, ఈ ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి అడుగులో అండగా నిలిచారు. ఈ విజయం పూర్తిగా మీడియా మిత్రులదే" అని అన్నారు.

ర్యాలీలో పాల్గొన్న ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ఉషా రాణి మాట్లాడుతూ, ప్లాస్టిక్ వల్ల పర్యావరణమే కాదు, గర్భిణీలు, చిన్నపిల్లలు, భవిష్యత్ తరాల ఆరోగ్యం కూడా ప్రమాదంలో పడుతోందని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ప్రతి కుటుంబం తమ ఇంటి నుంచే ప్రారంభించాలని సూచించారు.

ప్రముఖ మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ గరుగూ బాలాజీ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ అనేది



కేవలం ఒక ఉద్యమం కాదని, అది మన జీవన విధానంలో భాగం కావాలని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు.

పర్యావరణ పరిరక్షణ కోసం ఎన్నో సంవత్సరాలుగా ప్లాస్టిక్ వ్యతిరేక పోరాటం చేస్తున్న శ్రీ అనిల్ కూడా ర్యాలీలో పాల్గొని, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి పౌరుడు బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించి, ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మరియు సోషల్ మీడియా ప్రతినిధుల సేవలను పలువురు అభినందించారు. సమాజ హితం కోసం మీడియా పోషిస్తున్న పాత్ర ఆదర్శనీయమని కొనియాడారు

## నవోదయ కాలనీ యందు ఘనంగా ఏకలవ్య జయంతి

అనంతపురం, జులై 25 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా నవోదయ కాలనీ లో కావేటి ఉమామహేశ్వరి గారిఆధ్వర్యంలో ( రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుమహేశ్వరి ఏకలవ్య మహిళా సంఘం ఉ ఆలిండియా ఏకలవ్య ఎరుకల సంక్షేమ సంఘం )ఆధ్వర్యంలొ ఘనంగా ఏకలవ్య మహారాజు గారి జన్మదిన వేడుకలు జరపడం జరిగింది కార్యక్రమానికిముఖ్య విశిష్టతిధిగా ఏపీ ఎస్టీ కమిషన్ సభ్యులు ఈ. వెంకటప్ప గారు , సాకే చిరంజీవి ఆల్ ఇండియా ఏకలవ్య సంక్షేమ సంఘంరాష్ట్ర అధ్యక్షులు సాకే చిరంజీవి గారు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే వీరాంజనేయులు గారు మరియు గుజ్జల శివగారు, సాకే శ్రీనివాసులు గారు గాయత్రి గారు సాకే ఆనంద్ గారు, గుజ్జల సర్దార్ గారు, గు జ్జల హరికృష్ణ, సాకే రవి, రాప్తాడు సాకే చిరంజీవి గారు, భారతి గారు,యశోద గారు, సౌభాగ్య

సరసు లతా శివమ్మ అశ్విని రాములమ్మ యశోదకాలనీ పెద్దలు బాల ఆంజనేయులు గారు శివయ్య గారు శ్రీరాములు గారు, సౌభాగ్య గారు, సాకే లక్ష్మీనారాయణమ్మ గారు సాకే పెద్దన్న గారు



గిరిజన గురుకుల పాఠశాల పిల్లలు కాలనీ కులస్తులు, పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కమిషన్ సభ్యులు వెంకటప్ప గారు ఎరుకల జాతి కోసం నిరంతరం కృషి చేస్తానని ఏకలవ్య విగ్రహానికి కూడా నా వంతు సహకారం అందిస్తానని ఏకలవ్య జయంతిలి లిఅధికారికంగాచెయ్యడానికి సీఎం గారి దృష్టికి మరియు నారా లోకేష్ గారి దృష్టికి తీసుకెళ్లి వచ్చే సంవత్సరం లోపు తప్పకుండా అధికారికంగా జీవో ఇప్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది

ఏకలవ్య జయంతి సందర్భంగా మహిళా అధ్యక్షురాలు ఆధ్వర్యంలో అన్నదానం కూడా చేయడం జరిగింది

## మండల స్థాయి కబడ్డీలో విజన్ హైస్కూల్ జట్టు ప్రతిభ



యాడికి, జులై 25 (అనంత ప్రభ)
అనంతపురం చాంపియన్షిప్ మండలస్థాయి కబడ్డీ పోటీల్లో విజన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ జట్టు రన్నరప్‌గా నిలిచి ప్రతిభ చాటింది. యాడికిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ పోటీల్లో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల జట్లు ఉత్కంఠభరితంగా తలపడ్డాయి. ఫైనల్‌కు యాడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జట్టు, విజన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ జట్టు చేరాయి. తుది పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విజేతగా నిలవగా, విజన్ హైస్కూల్ జట్టు రన్నరప్‌గా నిలిచి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా రన్నరప్ జట్టు విద్యార్థులకు నిర్వాహకులు పతకాలు ప్రదానం చేశారు.విజన్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభను పాఠశాల కరస్పాండెంట్ విశ్వనాథ్, ఉపాధ్యాయులు అమర్, శేఖర్, కోటి, ప్రసాద్ అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు

## ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాలతో సీసీ రోడ్ల నిర్మాణానికి ఏర్పాట్లు




యాడికి, జులై 25 (అనంత ప్రభ)
తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు యాడికి మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ సమీపంలో నూతన సిమెంట్ రోడ్ల నిర్మాణానికి అధికారులు శనివారం కొలతలు వేశారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని పరిశీలిస్తూ అధికారులు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ డీఈ యల్లం నాయుడు మాట్లాడుతూ రోడ్ల వెంట ఉన్న ఆక్రమణలను షాపు నిర్వాహకులు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని సూచించారు. ఆక్రమణలు తొలగించిన వెంటనే సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తామని తెలిపారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా నాణ్యమైన రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ జేఈఈ వరప్రసాద్, ఈఓఆర్డీ శశికళ, పంచాయతీ ఈవో గీత, టీడీపీ సీనియర్ నాయకులు గొర్తి రుద్రమనాయుడు, సచివాలయ సిబ్బంది, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు, చిన్నారుల భద్రతే పోలీసుల ప్రాధాన్యం



యాడికి, జులై 25 (అనంత ప్రభ)
మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని యాడికి సీఐ శ్రీనివాసులు సూచించారు. శనివారం రాయలచెరువులో క్రైమ్ అగెనెస్ట్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ అంశంపై నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలు, చిన్నారుల రక్షణకు ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలు, అందుబాటులో ఉన్న రక్షణ చర్యలు, ఫిర్యాదుల స్వీకరణ విధానం, నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యంపై వివరించారు. ఎలాంటి వేధింపులు, దాడులు లేదా అనుమానాస్పద ఘటనలు జరిగినా ఆలస్యం చేయకుండా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని, ప్రజల్లో చట్టాలపై అవగాహన పెరగడం ద్వారా నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని సీఐ శ్రీనివాసులు తెలిపారు. సమావేశంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు హెచ్చరిక డ్రమ్‌ల ఏర్పాటు




యాడికి, జులై 25 (అనంత ప్రభ)
యాడికి మండల పరిధిలోని రాయలచెరువు వద్ద ఎన్‌హెచ్ 67 జాతీయ రహదారిపై వాహనదారుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ శనివారం సీఐ శ్రీనివాసులు పోలీసు సిబ్బందితో కలిసి హెచ్చరిక డ్రమ్‌లను ఏర్పాటు చేశారు. ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ ఏర్పాట్లు చేపట్టినట్లు ఆయన తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ, వేగ నియంత్రణతో అప్రమత్తంగా ప్రయాణించాలని సీఐ శ్రీనివాసులు సూచించారు. ప్రజల ప్రాణ భద్రతే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు

## వైభవంగా యాడికిలో తొలి ఏకాదశి వేడుకలు



యాడికి, జూలై 25 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి దేవాలయంతో పాటు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో శనివారం తొలి ఏకాదశి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేకువజామునే స్వామివార్లకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించి సుందరంగా అలంకరించారు. అనంతరం జరిగిన ప్రత్యేక పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమాల అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. తొలి ఏకాదశి సందర్భంగా రెండు ఆలయాలు భక్తులతో కిటకిటలాడగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## పరిటాల సునీతమ్మ ప్రత్యేకత చొరవతో తోపుదుర్తి కి తారు రోడ్డు



ఆత్మకూరు, జూలై 25 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండల తోపుదుర్తి గ్రామానికి కూటమి ప్రభుతం వచ్చిన రెండు సంవత్సరాలకే ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ తారు రోడ్డు వేయించడం జరిగిందని మండల కన్వీనర్ శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ బాబు తెలిపారు. శనివారం రోజున తోపుదుర్తి గ్రామంలోని నూతనంగా నిర్మిస్తున్న తరురోడ్డు పనులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పనులు ప్రారంభించి నెలలోపే ఎమ్మెల్యే తారు రోడ్డు పనులను పూర్తి చేయించారని వారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామాలలో సీసీ రోడ్ లు, తారు రోడ్ లు, వీధి లైట్ లు వేయించి అభివృద్ధి చేస్తున్న ఘనత పరిటాల సునీత్తమ్మదే నని పరిటాల అంటే అభిరుద్ధియని అభిరుద్ధి అంటే పరిటాల అని గత ఎన్నో ఏళ్లుగా సరిగా రోడ్డు లేక ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలకు ఎమ్మెల్యే పరిటాల స-ునీతమ్మ చొరవతో తారు రోడ్డు నిర్మించడంతో స్థానిక గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని వారన్నారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ గంతి శ్రీనివాసులు, హిందూపూర్ పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి, తోపుదుర్తి, సనప నాయకులు తదితరులు పాల్గొన్నారు

## యాడికిలో పర్యటించిన ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి





యాడికి, జూలై 25 (అనంత ప్రభ)
తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి శనివారం యాడికి మండల కేంద్రంలో పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ముందుగా సంత మార్కెట్‌లో నిర్మాణంలో ఉన్న ఫంక్షన్ హాల్ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్థానికులు మార్కెట్ వీధిలో రోడ్డు పూర్తిగా దెబ్బతిని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.
దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి, మార్కెట్ వీధితో పాటు అవసరమైన ప్రాంతాల్లో నూతన సిమెంట్ కాంక్రీట్ రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. అనంతరం యాడికి మండలంలోని కమలపాడు సమీపంలో కొనసాగుతున్న యాడికి కాలువ పనులను పరిశీలించి, పనుల నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ యల్లం నాయుడు, జేఈ వరప్రసాద్, ఈఓఆర్డీ శశికళ, పంచాయతీ ఈఓ గీత, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య,టీడీపీ సీనియర్ నాయకుడు గొర్తి రుద్రమ నాయుడు, పరిమి చరణ్, టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆది, విశ్వనాథ్, గుండా నారాయణస్వామి, బీసీ సెల్ కన్వీనర్ తిరంపురం నీలకంఠ, సచివాలయ సిబ్బంది, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి తోరెడ్డి రాజారెడ్డి చేయూత



యాడికి, జూలై 25 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని హైస్కూల్ గ్రౌండ్ సమీపంలోని నాగులకట్ట వీధిలో వెలసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం అభివృద్ధి పనులు, అలాగే శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి స్ఫటిక లింగ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి యాడికి మండలం పెద్దపేట గ్రామానికి చెందిన తోరెడ్డి రామకృష్ణారెడ్డి కుమారుడు తోరెడ్డి రాజారెడ్డి రూ.70 వేల నగదు విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో చేసే దానం తరతరాలకు పుణ్యఫలాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి తోడ్పాటునందించిన తోరెడ్డి రాజారెడ్డి, వారి కుటుంబ సభ్యులపై శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో గుండా నాగరాజు, రామాంజనేయులు, కండ్లపల్లి రఘునాథ్, గుండా దేవేంద్ర, గుండా ఓబులేసు, కుమ్మెత రామిరెడ్డి, కుండా లక్ష్మీనారాయణ, మంజునాథ్, శేఖర్, ఎర్రిస్వామి, మండ్ల సురేష్, గుండా నారాయణస్వామి తదితర ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## 27న పంపనూరు ఆలయంలో వరుణ హోమం



ఆత్మకూరు, జులై 25 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల పరిధిలోని పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో సోమవారం వరణ హోమం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో బాబు మరియు పాలకమండలి సభ్యులు ఒక ప్రకటనలో తెలియచేశారు. ప్రభుత్వ సూచన మేరకు ఎల్నీనో ద్వారా కలుగుతున్న తీవ్ర వర్షాభావ పరిస్థితులను ఎదురుకోవడానికి 6 ఏ ప్రధాన దేవాలయాల వద్ద శాస్త్ర పరంగా సహస్ర ఘటాభిషేకం " మరియు "వరుణ హోమం" నిర్వహించడానికి ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు అందాయి. దీనిని దృష్టిలో ఉంచుకొని 27వ తేదీ సోమవారం ఉదయం 8 గంటల నుంచి పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి విశేషంగా "సహస్ర ఘటాభిషేకం" మరియు "వరుణ హోమం" నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు, మరియు పంపనూరు గ్రామ-స్థులు విరివిగా ఈ కార్యక్రమం లో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని తెలియచేసారు,
ఆలయ ఈవో బాబు పాలకమండలి చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి ఇతర సభ్యులు దేవదాయ శాఖ సిబ్బంది శనివారం ప్రత్యేక సమావేశమై సోమవారం వరుణ హోమం నిర్వహించడానికి ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ ను ఆహ్వానించామని వారు కూడా ఈ కార్యక్రమానికి విచ్చేస్తున్నారని వారు తెలిపారు

## అనంతపురం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సత్యాగ్రహం యాత్ర చేపట్టిన పార్టీ శ్రేణులు



అనంతపురం, జులై 25 (అనంత ప్రభ)
అనంతపురం ఈరోజు సాయంత్రం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి అనంతపురం టవర్ క్లాక్ వరకు కాంగ్రెస్ అధ్యక్షులు మరియు క్రియాశీలక అభ్యర్థులు ఆధ్వర్యంలో ఏఐసీసీ, ఏపీసీసీ పిలుపు మేరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా పై శనివారం సాయంత్రం అనంతపురం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక టవర్ క్లాక్ నుండి గాంధీ విగ్రహం వరకు నిరసన చేస్తూ జాతిపిత మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి పెద్ద ఎత్తున సత్యమేవ జయతే అంటూ నినాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ ఇమామ్ వలి మీడియాతో మాట్లాడుతూ విద్యార్థుల ఐక్య ఉద్యమం, విపక్ష నేత రాహుల్ గాంధీజీ 2పోరాటానికి దక్కిన విజయం. బెదిరింపులకు జడవకుండా, కేసులకు భయపడకుండా, లాఠీ దెబ్బలకు ఓర్చుకుంటూ, రక్తాన్ని సైతం చిందించి, మంత్రిని గద్దె దించే వరకు అలుపెరగని పోరాటం చేసిన ప్రతి విద్యార్థికి, యువతకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అదేవిధంగా బీజేపీ అహంకారానికి, ప్రశ్నించే గొంతును అణచివేయాలని చూసే కుట్రలకు, ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే చర్యలకు గట్టి సమాధానం ఇది. విద్యాశాఖ మంత్రి రాజీనామా దేశ ప్రజల్లో పెరిగిన అసంతృప్తికి నిదర్శనం. బీజేపీ అంతానికి తొలిమెట్టు. నీట్ పేపర్ లీకులను దాచేందుకు ఎన్ని కుయుక్తులు పన్నినా,ఉద్యమాన్ని తొక్కిపెట్టాలని చూసినా, విద్యార్థి శక్తి ముందు చివరకు తలవంచడం మోదీజీ పని అయింది అన్నారు. పిల్లల భవిష్యత్తుతో చెలగాటం ఆడితే యువత తగిన సమాధానం చెప్తుందని నిరూపించిన సందర్భమిది. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు, విద్యార్థుల హక్కులను రక్షించేందుకు, ప్రజా వ్యతిరేక విధానాల అంతానికి ప్రజలతో కలిసి కాంగ్రెస్ నిరంతర పోరాటం చేస్తుంది అని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏపీసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకేశంకర్, రాష్ట్ర మైనార్టీ అధ్యక్షుడు శాలి దాదా, కాంగ్రెస్ పార్టీ నాయకులు జాన్ వెస్లీ, నరసింహ రెడ్డి, హరి రాయల్, కునుతురు షఫీ, సుధాకర్ , నారాయణ స్వామి, దాదు , మౌలానా సాహెబ్, చేతన్, చరణ్, తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్న టీడీపీ కార్యకర్తను పరామర్శించిన ధర్మతేజ టీడీపీ నాయకులు



అనంతపురం, జులై 25 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా కంబదూరు మండలం పాల్లూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు చెరుకూరి రామప్ప అనారోగ్యంతో అనంతపురంలోని శ్రీనివాస న్యూరో ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారి సూచనలతో ఆసుపత్రికి స్థానిక నాయకులతో కలిసి వెళ్లి పరామర్శించిన టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ గారు...

## అనంతపురంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రజా దర్బార్



అనంతపురం, జులై 25 (అనంత ప్రభ)
అనంతపురం నగరంలోని రామ్‌నగర్‌లో ఉన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ గారి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను మంత్రివర్యుల దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా ప్రజల నుంచి అందిన ప్రతి వినతిని మంత్రివర్యులు స్వ-యంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు

## డెంగ్యూపై విద్యార్థుల్లో అవగాహన



యాడికి, జులై 25 (అనంత ప్రభ)
జిల్లా మలేరియా అధికారి డి ఓబుల్ ఆదేశాల మేరకు శ్రీనివాసపురం అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డా ముస్కిన్ హుల్ హక్ ఆధ్వర్యంలో కేవీజీబీ మైనార్టీ పాఠశాలలో డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు విద్యార్థులకు డెంగ్యూ లక్షణాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించి నిల్వ నీటిని తొలగిస్తే దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని వివరించారు. అనంతరం విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అలాగే అర్బన్ హెల్త్ సెంటర్ ల్యాబ్‌ను పరిశీలించి, ల్యాబ్ టెక్నీషియన్ అబూబకర్‌కు రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు.కార్యక్రమంలో మేల్ హెల్త్ అసిస్టెంట్ నబీ రసూల్, ఎంఫీహెచ్‌ఏ(ఎఫ్) రమాదేవి, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.



AP 4PG 26- 7- 2026 SUNDAY qxp_Layout 1 25-07-2026 10:06 PM Page 3



# ఘనంగా ఏకలవ్య ఉత్సవాలలో ఎస్టీ, ఎస్సీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు

అనంత, జూలై 25 (అనంత ప్రభ)

గిరిజన నాయకులు సాకే వీరాంజనేయులు వారి ఆధ్వర్యంలో స్థానిక అనంతపురం పాతూరు గిరిజన భవనంలో ఘనంగా మహారాజ్ శ్రీశ్రీ ఏకలవ్య జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ సభ్యులు పి. వెంకటప్ప, ఆర్ఎంఓ హేమలత, ఫైర్ స్టేషన్ డి.ఎస్.పి లింగమయ్య విచ్చేసారు. మహారాజ్ శ్రీశ్రీ ఏకలవ్య చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులు అర్పించి జై ఏకలవ్య జై గిరిజన నినాదాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటప్ప మాట్లాడుతూ

రాష్ట్ర కూటమి ప్రభుత్వం నుంచి గిరిజనులకు రావాల్సిన సంక్షేమ పథకాలు అధికారులు సక్రమంగా అందజేయాలని తెలియజేశారు. అదేవిధంగా ఏకలవ్య జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రకటించే విధంగా, అలాగే అనంతపురంలో ఏకలవ్య విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది. అనంతరం గిరిజన నాయకులు సాకే వీరాంజనే-యులు మాట్లాడుతూ

ప్రతి సంవత్సరం ఆషాడమాసం తొలి ఏకాదశి రోజున ఆది మూలపురుషుడు, ఎరుకల జాతి ఆరాధ్య దైవం, విలువిద్యలో మేటి గొప్ప త్యాగశీలి యోధుడు అయినటువంటి శ్రీశ్రీ మహారాజ్ ఏకలవ్య జయంతి కార్యక్రమాన్ని జరుపుకోవడం ఆనవాయితుగా వస్తుంది.



దేశవ్యాప్తంగా ఉన్నటువంటి కులస్తులందరూ ఒక తాటిపైకి వచ్చి ప్రతి గ్రామాల్లోనూ ప్రతి మండల స్థాయి జిల్లా స్థాయిలోనూ ఈ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకుంటారు ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఎరుకుల కులస్తులందరూ లక్షలాదిగా జనాభా ఉన్నారు ప్రతి కులంలోనూ ఒక దైవమున్నట్టుగా మా కులానికి ఏకలవ్యాడే ఆరాధ్య దైవం అలాంటి యోధుడు జయంతి కార్యక్రమాన్ని వచ్చే సంవత్సరం నుంచి అధికారికంగా జరుపుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వాలు అవకాశం కల్పించాలని అదేవిధంగా అనంతపురం నడిబొడ్డున ఏకలవ్యాని విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించి విగ్రహం ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మా గిరిజనులను పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని గురుకుల పాఠశాల ద్వారా మెరుగైన మంచి విద్యను అందిస్తూ ,మంచి బోధన సిబ్బందిని ఇచ్చి, హాస్టల్లో మౌలిక వసతులు పెంచి, నాణ్యమైన భోజనం అందిస్తూ, గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం మంచి అవకాశం కల్పించదని అన్ని విధాలుగా అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని అదేవిధంగా గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయని తద్వారా ఎంతో మంది గిరిజనుల విద్యార్థిని విద్యార్థులకు చదువుకునే అవకాశం కలిగిందని. అదేవిధంగా కుల వృత్తులు చేసుకునే వారికి సబ్సిడీ రుణాల ద్వారా రుణాలు అందించాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు సాకే చిరంజీవిగారు, సాకే ఉమామహేశ్వరి , గాయత్రి , ఆనంద్, శ్రీరాములు, నాగరాజు, జి. శివ, గుజ్జుల ముత్యాలమ్మ, సాకే గోవిందు, హరి, శివ శంకర్ నాయక్, మల్లికార్జున నాయక్ గిరిజన మహిళలు ఎరుకల కులస్తులు గిరిజన విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







## మలబద్ధకంతో ముప్పుతిప్పలు పడుతున్నారా? ఈ ఆయుర్వేద చిట్కాలు పాటించండి

### త్రిఫల చూర్ణం

మలబద్ధకం నుంచి ఉపశమనాన్ని కలిగించే అత్యంత ప్రభావవంతమైన ఆయుర్వేద నివారణల్లో త్రిఫల చూర్ణం ఒకటి. వేడి నీటిలో దీన్ని కలుపుకుని త్రిఫల టీని తయారుచేసుకోవచ్చు. అర టీ స్పూన్ ధనియాలు, పావు టీ స్పూన్ యాలకులు పొడి చేసుకుని త్రిఫల చూర్ణంతో పాటు ఒక గ్లాసు నీటిలో కలుపుకుని తాగొచ్చు. పేగు కదలికలు బాగుండేలా చేస్తుంది.

వేయించిన సోంపు గింజలు

ఒక గ్లాసు గోరు వెచ్చని నీటిలో ఒక టీ స్పూన్ వేయించిన లేదా పొడి చేసిన సోంపు గింజలు కలపాలి. వీటిని తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది. ఆరోగ్యకరమైన పేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. గ్యాస్ట్రిక్ ఎంజైమ్ లను ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది.

### బేల్ పండు గుజ్జు

వెలగక్కాయని బేల్ పండు అని కూడా పిలుస్తారు. ఇది మలబద్ధకం సమస్యని నివారిస్తుంది. సాయంత్రం భోజనానికి ముందు అరకప్పు బేల్ పండు గుజ్జు, ఒక టీ స్పూన్ బెల్లం కలిపి తినాలి. బేల్ రసంలో కొద్దిగా చింతపండు నీళ్ళు, బెల్లం కలిపి షర్బత్ లాగా చేసుకుని తీసుకోవచ్చు. డయాబెటిక్ బాధితులైతే ఈ పండు తినే ముందు వైద్యుని సలహా తీసుకోవాలి. ఇది ఎక్కువ మోతాదులో తీసుకోకూడదు. ఎందుకంటే కడుపుని మరింత ఇబ్బంది పెడుతుంది.

## డయాబెటిస్ ఉన్నవారు పరగడుపున ఖాళీ పొట్టతో తినాల్సిన ఫుడ్స్ ఇవే



రోజంతా శరీరం ఉత్తేజంగా పని చేయాలంటే పరగడుపున తినే ఆహారం ముఖ్య పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు అల్పాహారం విషయంలో చాలా జాగ్రత్తలు పాటించాలి. వారు పొట్ట నిండడమే కాదు, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలో నెమ్మదిగా విడుదల చేసే ఆహారాలను ఎంపిక చేసుకోవాలి. అల్పాహారంలో షుగర్ స్థాయిలను అధికంగా చేసే ఫుడ్ ను తింటే రోజంతా ఇబ్బంది పడాల్సి వస్తుంది. మధుమేహం ఉన్నవారు ఉదయానే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను అధికంగా కలిగి ఉండే అవకాశం ఉంది. ఎందుకంటే మన కాలేయం అదనపు గ్లూకోజ్‌ని ఉత్పత్తి చేస్తుంది. మీకు దాహంగా అనిపించినా, అతిగా మూత్ర విసర్జన చేసినా, ఉదయాన్నే చూపు మందగించినట్టు అనిపించినా... మీ రక్తంలో చక్కెర స్థాయిలు అధికంగా ఉన్నట్టు లెక్క. కాబట్టి ఆహార పరంగా జాగ్రత్తలు తీసుకోవాలి. పరగడుపునే తినాల్సిన సూపర్ ఫుడ్స్ ఇవే.

1. ఉదయాన పరగడుపున ఒక స్పూను ఆవు నెయ్యిలో చిటికెడు పసుపు పొడి కలుపుకొని తినేయాలి. ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను పెరగకుండా రోజంతా కాపాడడంలో ముందుంటుంది. అలాగే తీపి పదార్థాలు తినాలన్న కోరికలను కూడా నియంత్రిస్తుంది. నెయ్యి పొట్ట నిండిన భావనను పెంచితే, పసుపు శరీరంలో ఇన్ఫ్లమేషన్ ను తగ్గిస్తుంది.

2. ఒక టేబుల్ స్పూన్ ఆపిల్ సిడర్ వెనిగర్ తాగిన మంచిదే. లేదా ఒక స్పూన్ ఉసిరి రసం తాగిన ఉత్తమమే. ఇది లేకుంటే గ్లాసు నీటిలో నిమ్మరసం కలిపి పరగడుపున తాగేయండి. ఈ ద్రావకాలు శరీరంపై ఆల్కలైజింగ్ ప్రభావాన్ని చూపిస్తాయి. శరీరాన్ని ఆల్కలీన్‌గా ఉంచడానికి ఈ ద్రవ పదార్థాలను ఎంచుకోవచ్చు.

3. దాల్చిన చెక్క వల్ల మధుమేహలుకు ఎంతో ఉపయోగం. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే ఒక మసాలా. రోజంతా రక్తంలో చక్కెర స్థాయిలు నిర్వహించడానికి ఇది ఎంతో సహాయపడుతుంది. దాల్చిన చెక్కతో టీ చేసుకుని తాగితే మంచిది.

4. మెంతి నీరు మధుమేహలకు నిజంగానే సూపర్ ఫుడ్. దీన్ని తీసుకోవడం వల్ల శరీరం కార్బోహైడ్రేట్లను శోషించుకోకుండా కాపాడుతుంది. ఒక టీ స్పూన్ మెంతి గింజలను రాత్రంతా నానబెట్టి ఉదయం లేచాక ఆ నీటిని తాగేయాలి. ఆ గింజలను కూడా నమిలి మింగేయాలి. ఇలా నెల రోజులు చేస్తే చాలు పూర్తిగా అదుపులోకి వచ్చేస్తుంది.

## వారానికోసారి బాడీ మసాజ్ చేయించుకుంటే ఈ సమస్యలన్నీ మాయం

మనదేశంలో బాడీ మసాజ్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయి. కానీ వాటికి వెళ్లే వారి సంఖ్య తక్కువే. కేవలం ధనవంతులు మాత్రమే బాడీ మసాజ్ సెంటర్లకు వెళుతూ ఉంటారు. బాడీ మసాజ్ అంత అవసరం లేదని అనుకుంటూ ఉంటారు చాలామంది. నిజానికి బాడీ మసాజ్ మన శరీరానికి చాలా అవసరం. ఇది ఎన్నో ఆరోగ్య సమస్యలను కట్టడి చేస్తుంది. వారానికి ఒక్కసారి బాడీ మసాజ్ చేయించుకున్నా చాలు, ఎన్నో శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.



%ఒత్తిడి

మసాజ్ చేయడం వల్ల శరీరంలోని కార్టిసాల్ హార్మోన్ స్థాయిలు తగ్గుతాయి. ఈ కార్టిసోల్ హార్మోన్ వల్లే ఒత్తిడి అధికంగా అనిపిస్తుంది. మనకి ఏదైనా ఒత్తిడిగా అనిపించింది అంటే శరీరంలో కార్టిసోల్ హార్మోన్ ఉత్పత్తి అవుతోందని అర్థం. ఈ హార్మోన్స్ స్థాయిలను తగ్గించడం ద్వారా ఒత్తిడి, మానసిక ఆందోళనలను అదుపులో ఉంచవచ్చు. ఫలితంగా మనసు శరీరం, రిలాక్స్ గా ఉంటాయి.

కండరాల నొప్పి

బాడీ మసాజ్ చేయడం వల్ల శరీరం మొత్తం రక్తప్రసరణ సవ్యంగా జరుగుతుంది. శరీరానికి ఆనందాన్,ని ప్రశాంతతను అందించే ఎండార్ఫిన్ హార్మోను విడుదల చేయడానికి బాడీ మసాజ్ సహకరిస్తుంది. దీనివల్ల కండరాల ఒత్తిడి, నొప్పి తగ్గుతాయి. ఇది శారీరక ఆరోగ్యానికి మంచిది.

నిద్ర కోసం

నిద్రపోయే ముందు మసాజ్ చేయించుకుంటే ఎంతో ప్రశాంతంగా నిద్ర పడుతుంది. బాడీ మసాజ్ చేయించుకున్న వారికి నిద్ర నాణ్యత ఎక్కువ. శరీరం, మనసు రెండూ ప్రశాంతంగా ఉంటాయి. కనుక నిద్ర కూడా సంపూర్ణంగా పడుతుంది. ఆందోళన, ఒత్తిడి లాంటివి ఉండవు.

రోగనిరోధక శక్తికి

బాడీ మసాజ్ చేయడం వల్ల రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. ఇవి ఒత్తిడి హార్మోన్ ను తగ్గించడమే కాదు తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచుతాయి. తెల్ల రక్త కణాల సంఖ్య పెరగడం వల్ల మన రోగనిరోధక వ్యవస్థ సమర్థంగా పనిచేస్తుంది. తక్కువ అనారోగ్యాలకి గురవుతారు. అందుకే వారానికి ఒకసారైనా కచ్చితంగా మసాజ్ చేయించుకోవాలి.

అలసట తగ్గి...

బాడీ మసాజ్‌లు వారానికి రెండు లేదా మూడుసార్లు చేయించుకుంటే మానసికంగా అలసట తగ్గుతుంది. మెదడుకు రక్త ప్రవాహం పెరుగుతుంది. దీనివల్ల ఆలోచనల్లో, నిర్ణయాల్లో స్పష్టత పెరుగుతుంది. దృష్టి మెరుగుపడుతుంది. ఉత్పాదకత, సృజనాత్మకత లాంటివి పెరుగుతాయి.

ఆపరేషన్ చేయించుకున్నాక శరీరం మొత్తం మళ్లీ సవ్యంగా రక్తప్రసరణ చేయడానికి బాడీ మసాజ్ ఉపయోగపడుతుంది. గాయాల వల్ల కలిగే నొప్పి నుంచి ఈ మసాజ్ ఉపశమనం లభిస్తుంది.

## డ్రైఫ్రూట్స్ చిక్కీ ఇంట్లోనే ఇలా చక్కగా చేసేయండి

**కావాల్సిన పదార్థాలు, బాదం పప్పులు - పదిహేను**
**జీడిపప్పులు - పది, పిస్తా పప్పులు - పది**
**గుమ్మడి గింజలు - మూడు స్పూన్లు, ఎండు నల్ల ద్రాక్షలు - పది**
**నువ్వులు - నాలుగు స్పూన్లు, బెల్లం తురుము - ఒక కప్పు**
**నీళ్లు - సరిపడా, నెయ్యి - ఒక చెంచా**

కావాల్సిన పదార్థాలు

1. బాదం పప్పులు, జీడిపప్పులు, పిస్తాలు, ఎండు నల్లద్రాక్షలు సన్నగా తరుక్కోవాలి.
2. స్టవ్ మీద కళాయి పెట్టి డ్రై ఫ్రూట్స్‌ని వేయించి తీసి పక్కన పెట్టుకోవాలి.
3. ఇప్పుడు అదే కళాయిలో ఒక చెంచా నెయ్యి వేయాలి. అందులో ఒక కప్పు బెల్లం, కాస్త నీరు వేసి బాగా కలుపుకోవాలి.
4. బెల్లం పాకం వచ్చేలా తయారయ్యాక అందులో ముందుగా వేయించిపెట్టుకున్న నట్స్ తో పాటూ, వేయించిన నువ్వులు, గుమ్మడి గింజలు కూడా వేసి బాగా కలపాలి.
5. ఒక పళ్లానికి అడుగున నెయ్యి రాసి అందులో ఈ మిశ్రమాన్ని పోయాలి.
6. కాస్త గోరువెచ్చగా ఉన్నప్పుడు ముక్కలుగా చాకుతో కోసి, ఎండాక ముక్కలు తీసి ఒక డబ్బాలోదాచుకోవాలి. అంతే పోషకాల చిక్కీ రెడీ అయినట్టే.

చలికాలంలో డ్రైఫ్రూట్స్ తినడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఈ కాలంలోనే రోగనిరోధక శక్తి తగ్గుతుంది. డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల ఆ శక్తి పెరుగుతుంది. ఈ సీజన్లో వచ్చే ఎన్నో అనారోగ్యాలకు ఇవి చెక్ పెడతాయి. ఫ్యాటీ యాసిడ్లు, ప్రొటీన్లు, ఫైబర్, విటమిన్ అధికంగా ఉంటాయి. శరీరంలో రక్తప్రసరణను, హిమోగ్లోబిన్ స్థాయిలను మెరుగుపరుస్తాయి. వీటిలో ఫ్లేవనాయిడ్స్, యాంటీ యాక్సిడెంట్లు క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకుంటాయి. ఫ్రీరాడికల్స్ తో పోరడతాయి.

AP 4PG 26- 7- 2026 SUNDAY qxp_Layout 1 25-07-2026 10:06 PM Page 4



# టాలీవుడ్ డైరెక్టర్‌తో డేటింగ్ రూమర్స్? ఆ హీరోతో రిలేషన్‌లో ఉన్నానంటూ హీరోయిన్ ట్విస్ట్!





చిత్ర పరిశ్రమలో బ్యాచిలర్ లైఫ్‌ను ఎంజాయ్ చేస్తున్న నటీనటులంతా ఒక్కొక్కరిగా మ్యారేజ్ లైఫ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నా. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు ఈ ట్రెండ్ కొనసాగుతోంది. ఎప్పటి నుంచో ప్రేమాయణం సాగిస్తున్న అమ్మాయిలంతా తమ పార్టనర్స్, కాబోయే భర్తలను పరిచయం చేస్తున్నారు. తాజాగా ఈ లిస్ట్‌లోకి తమిళ నటి బ్రిగిదా సాగా ఎంట్రీ ఇచ్చారు. ఈ వివరాల్లోకి వెళితే..

తమిళనాడుకు చెందిన బ్రిగిదా సాగా.. తొలుత ఆహా కళ్యాణం అనే తమిళ సీరియల్‌లో పవి టీచర్‌గా బాగా ఫేమస్ అయ్యారు. ఈ పాపులారిటీతో సినీరంగం నుంచి ఆమెకు అవకాశాలు వచ్చాయి. 2019లో అయోగ్య అనే సినిమాతో వెండితెర మీదకి అడుగుపెట్టారు బ్రిగిదా. ఆ తర్వాత వర్మా, మాస్టర్ సినిమాలలో నటించారు. వెళన్, ఇరవిన్ నిజాల్, గరుగన్, కొజిపణ్ణై చెల్లాదురై, మార్గాన్, ఇడ్లీ కడాయ్, హాట్ స్పాట్ సినిమాలతో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. సింధూరం, పెదకాపు పార్ట్ 1 సినిమాలతో తెలుగు వారిని కూడా ఆకట్టుకున్నారు.

అందరు హీరోయిన్ల మాదిరిగానే బ్రిగిదాపైనా పలు రూమర్స్ వచ్చాయి. ప్రధానంగా తెలుగు డైరెక్టర్, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు ఫేమ్ శ్రీకాంత్ అడ్డాలతో బ్రిగిదా రిలేషన్‌లో ఉన్నారంటూ అప్పట్లో వార్తలు వైరల్ అయ్యాయి. తెలుగు, తమిళ ఇండస్ట్రీలలో వీరి వ్యవహారం చర్చనీయాంశమైంది. శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో తెరకెక్కిన పెదకాపు సినిమాలో బ్రిగిదా సాగా నటించారు. ఈ సమయంలో వీరిద్దరి మధ్య ఏర్పడిన పరిచయం ప్రేమగా మారి ఇద్దరూ రిలేషన్‌లో ఉన్నట్లు గాసిప్స్ వైరల్ అయ్యాయి. అయితే ఇద్దరిలో ఎవరూ దీనిపై స్పందించలేదు.

కానీ తమిళ దర్శకుడు, నటుడు పార్థిబన్ అప్పట్లోనే బ్రిగిదా- శ్రీకాంత్ అడ్డాల వ్యవహారంపై ఘాటు వ్యాఖ్యలు చేస్తూ మీడియాపై మండిపడ్డారు. ఇదంతా ఒట్టిదేనని, వీరిద్దరి మధ్య ఎలాంటి బంధం లేదని తేల్చేశారు. శ్రీకాంత్ సతీమణి రాగసుధను తానే కోలీవుడ్‌కి పరిచయం చేశానని, ఇలాంటి వాటిని ఆమె అస్సలు పట్టించుకోదేదని పార్థిబన్ తేల్చేశారు. దాంతో శ్రీకాంత్ అడ్డాల- బ్రిగిదాల రిలేషన్ వార్తలకు చెక్ పడింది. ఇద్దరూ ఎవరి సినిమాలతో వారు బిజీగా ఉన్నారు. ఈ క్రమంలో బ్రిగిదా సాగా సైలెంట్‌గా షాకిచ్చారు. తాను ఒకరితో రిలేషన్‌లో ఉంటున్నానని, ప్రియుడితో ఉన్న ఫోటోను షేర్ చేశారు.

తమిళ నటుడు, యువ హీరో అనంత్ రామ్‌తో తాను రిలేషన్‌లో ఉన్నట్లు తాజాగా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడించారు బ్రిగిదా. నా చిన్నప్పుడు అందమైన ప్రేమకథలు కేవలం సినిమాలలో ఉంటాయేమో అనుకునే దానిని, కానీ జీవితం నా కోసం అద్భుతమైన, అందమైన కథ రాసింది. నా ఫిలిం జర్నీలో నా లాంటి అభిరుచులు, కలలు ఉన్న అనంత్ నాకు తారసపడ్డాడు. స్నేహంతో మొదలైన మా బంధం ఇప్పుడు ప్రేమ వరకు వచ్చింది. అంతేకాదు.. మేమిద్దరం ఐ లవ్ యూ అని చెప్పుకుని వదిలేసే రకం కాదంటూ బ్రిగిదా రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతుండగా.. సినీ ప్రముఖులు, అభిమానులు, సన్నిహితులు బ్రిగిదా- అనంత్ రామ్ జోడీకి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. త్వరలోనే గుడ్ న్యూస్ చెప్పాలంటూ ఆకాంక్షిస్తున్నారు. అనంత్ రామ్ కూడా చిన్నా చితకా సినిమాలలో ఇప్పుడిప్పుడే నిలదొక్కుకునే యత్నాల్లో ఉన్నాడు.




# హైదరాబాద్‌లో సల్మాన్ ఖాన్ సందడి.. నయనతార ఎంట్రీతో పెరిగిన అంచనాలు!




బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ మోస్ట్ అవేటెడ్ ప్రాజెక్ట్ 'హంజ63' షూటింగ్ ఈ వారమే హైదరాబాద్‌లో మొదలు కానుంది. ఈ భారీ షెడ్యూల్ కోసం దర్శకుడు వంశీ పైడిపల్లి ఇప్పటికే నగరంలోని కీలక లొకేషన్లను ఫైనలైజ్ చేశారు. సల్మాన్ రాక కోసం ఇక్కడి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. బాలీవుడ్, టాలీవుడ్ కలయికలో వస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తమ నగరంలోనే ఇంత పెద్ద సినిమా షూటింగ్ జరుగుతుండటంతో స్థానిక సినీ ప్రియులు ఖుషీ అవుతున్నారు. షూటింగ్ షెడ్యూల్‌ను పక్కాగా ప్లాన్ చేసిన చిత్ర యూనిట్, ఈ వారాంతంలో పనులన్నీ పూర్తి చేసింది. ఈ సినిమా కోసం లేడీ సూపర్ స్టార్ నయనతార తన బిజీ కాల్ షీట్ నుంచి ప్రత్యేకంగా డేట్స్ కేటాయించారు. ఆమె రాకతో ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌కు మరింత స్టార్ వాల్యూ పెరిగింది. షూటింగ్ స్పాట్స్ దగ్గర ఫ్యాన్స్ రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ పోలీసులు కూడా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. హీరోయిన్ డేట్స్ విషయంలో ఉన్న సస్పెన్స్‌కు ఈ అప్‌డేట్‌తో తెరపడింది.

నగరంలోని ఐకానిక్ లొకేషన్లతో పాటు ప్రైవేట్ స్టూడియోల్లో భారీ యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరించనున్నారు. దాదాపు మూడు వారాల పాటు ఈ షెడ్యూల్ కొనసాగనుంది. సల్మాన్ ఖాన్ లుక్ లీక్ అవ్వకుండా చిత్ర యూనిట్ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటోంది. సినిమా ఫస్ట్ హాఫ్‌కు ఈ షెడ్యూల్ వెన్నెముక లాంటిదని తెలుస్తోంది. ఇప్పటికే స్టంట్ కోఆర్డినేటర్లు, నటీనటులు హైదరాబాద్ చేరుకుని రిహార్సల్స్ మొదలుపెట్టేశారు. షూటింగ్ కోసం సిద్ధమైన నయనతార సల్మాన్ గ్లోబల్ స్టార్‌డమ్, వంశీ పైడిపల్లి మేకింగ్ స్టైల్ కలిసి ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనున్నాయి. సౌత్ ఇండియన్ నేటివిటీ మిస్ అవ్వకుండా మేకర్స్ ప్రతి ఫ్రేమ్‌ను జాగ్రత్తగా డిజైన్ చేస్తున్నారు. సల్మాన్-నయనతార జోడీ మధ్య కెమిస్ట్రీ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఈ కాంబినేషన్ సౌత్ మార్కెట్‌లో సినిమాకు భారీ ఓపెనింగ్స్ తెచ్చిపెడుతుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. నయనతార ఈ ప్రాజెక్ట్‌లో ఉండటం దక్షిణాది రాష్ట్రాల్లో సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. లోకల్ టెక్నీషియన్లతో సందడి సినిమాకు పక్కా రీజినల్ ఫ్లేవర్ తీసుకురావడానికి చాలా మంది తెలుగు టెక్నీషియన్లు ఈ ప్రాజెక్ట్‌లో భాగమయ్యారు. వంశీ పైడిపల్లి ఈ చిత్రాన్ని అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో విజువల్ వండర్‌గా తీర్చిదిద్దుతున్నారు. స్థానిక టాలెంట్‌ను ప్రోత్సహించడం ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకత.

# ఆల్ఫా బాక్సాఫీస్ రేస్ ప్రారంభం.. అడ్వాన్స్ బుకింగ్ రెస్పాన్స్ ఎలా ఉందంటే?




బాలీవుడ్ యువ హీరోయిన్లు ఆలియా భట్, శర్వరీ వాఘ్ తమ కొత్త సినిమా 'ఆల్ఫా'తో బాక్సాఫీస్ వద్ద యాక్షన్ మోత మోగించడానికి సిద్ధమయ్యారు. జూన్ 26, 27 తేదీల్లో విడుదలైన కొత్త ప్రోమోలు సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. జులై 3న విడుదల కానున్న ఈ సినిమా కోసం దేశవ్యాప్తంగా సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో వస్తున్న ఈ చిత్రం ఒక సరికొత్త మలుపుగా నిలవనుంది.

ఈ సినిమాలో ఆలియా, శర్వరీ అత్యంత కఠినమైన పోరాట దృశ్యాల్లో నటించారు. ఒక సూపర్ స్పై పాత్ర కోసం ఆలియా భట్ ఎంతో కష్టపడి శిక్షణ తీసుకుంది. శర్వరీతో కలిసి ఆమె చేసే హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనున్నాయి. ముఖ్యంగా మహిళా ప్రధాన యాక్షన్ సినిమాలను ఇష్టపడే ఆడియన్స్‌ను ఈ చిత్రం భారీగా ఆకట్టుకోనుంది.

ఆల్ఫా అడ్వాన్స్ బుకింగ్ ట్రెండ్స్.. ఇండియా వైడ్ రిలీజ్ డీటెయిల్స్

జులై 3న థియేటర్లలో ఈ సినిమా సందడి మొదలుకానుంది. ఇప్పటికే బుక్‌మైషో, పీవీఆర్ వంటి యాప్స్‌లో అడ్వాన్స్ బుకింగ్ అలర్ట్స్ కనిపిస్తున్నాయి. ఫస్ట్ డే ఫస్ట్ షో టికెట్ల కోసం ఫ్యాన్స్ అప్పుడే పోటీ పడుతున్నారు. మెట్రో నగరాలతో పాటు టైర్-2 సిటీల్లోనూ ఈ సినిమాపై భారీ హైప్ కనిపిస్తోంది.

ఆలియా భట్ 'ఆల్ఫా' తెలుగు వెర్షన్.. ఏపీ, తెలంగాణ స్క్రీన్ అప్‌డేట్స్

తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ సినిమా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. హిందీతో పాటు తెలుగు డబ్బింగ్ వెర్షన్ కూడా భారీ ఎత్తున విడుదల కానుంది. హైదరాబాద్, వైజాగ్ వంటి నగరాల్లో ఐమాక్స్ , పీవీఎక్స్ఎల్ వంటి ప్రీమియం స్క్రీన్లలో ఈ సినిమాను వీక్షించవచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ప్రేక్షకులకు వరల్డ్ క్లాస్ విజువల్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా ప్లాన్ చేస్తున్నారు.

ఆల్ఫా యాక్షన్ డిజైన్.. స్పై యూనివర్స్‌లో సరికొత్త ప్రయోగం

పఠాన్, టైగర్ సిరీస్ వంటి బ్లాక్ బస్టర్ సినిమాల బాటలోనే 'ఆల్ఫా' కూడా రూపొందింది. అయితే, మహిళా స్పైల కోణంలో కథను నడిపించడం ఈ సినిమా ప్రత్యేకత. భారీ బడ్జెట్, విదేశీ లొకేషన్లు, ఖరీదైన స్టంట్స్ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ ఏడాది గ్లోబల్ లెవల్లో స్పై జానర్ సినిమాలకు ఈ చిత్రం కొత్త ఊపునిస్తుందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు.

ఆల్ఫా ఇన్‌స్టాగ్రామ్ ప్రోమోలు.. అప్‌డేట్స్ మిస్ అవ్వకండి

మంచి సీట్లు మిస్ అవ్వకుండా ఉండాలంటే డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌లో టికెట్ రిమైండర్లు సెట్ చేసుకోవడం మంచిది. లేటెస్ట్ అప్‌డేట్స్, సాంగ్ రిలీజ్ వివరాలు, బిహైండ్ ది సీన్స్ వీడియోల కోసం ఆలియా భట్ అఫీషియల్ ఇన్‌స్టాగ్రామ్ పేజీని ఫాలో అవ్వండి. సినిమా రిలీజ్ కంటే ముందే ఎక్స్‌క్లూజివ్ విషయాలను తెలుసుకోవడానికి ఇది ఫ్యాన్స్‌కు మంచి అవకాశం.

# ది బాయ్ మూవీ రివ్యూ అండ్ రేటింగ్


మర్డర్ కేసులో జైలు శిక్ష అనుభవించిన మేరి లుకా (ఫర్జానా పాలథింగల్) జైలులోనే బిడ్డకు జన్మనిస్తుంది. శిక్షాకాలం పూర్తయిన తర్వాత కొడుకు వాసుదేవ్ (ఆదిశేషన్ కేఆర్)తో కలిసి బయటకు వస్తుంది. తమ ఐడెంటిటీ గురించి తెలియకుండా జాగ్రత్త పడుతూ పలు ప్రదేశాల్లో తలదాచుకొనే ప్రయత్నం చేస్తుంది. ఆ క్రమంలో ఓ వృద్ధురాలి సంరక్షణగా చేరుతుంది. అయితే తన కుటుంబానికి దూరంగా బతుకుతున్న వృద్ధురాలి కోరిక మేరకు చనిపోయిన తర్వాత ఆమె పార్థీవ దేహాన్ని తన ఇంటిలోనే పాతిపెడుతుంది. ఈ విషయం తెలుసుకొన్న కొడుకు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మేరిని అరెస్ట్ చేస్తారు. ఆ సమయంలో వాసుదేవ్ స్కూల్ వెళ్లడంతో తల్లి నుంచి విడిపోతాడు

మేరీ లుకా ఏ పరిస్థితుల్లో హత్య కేసులో ఇరుక్కొన్నది? మారు పేర్లతో తల్లి కొడుకులు ఎందుకు రహస్య జీవితాన్ని కొనసాగించారు? తమ గతం గురించి కొడుకు ఎలాంటి కథలు చెప్పింది? తల్లికి కొడుకు ఎలా అండగా నిలుస్తాడు? తల్లితో విడిపోయిన తర్వాత వాసుదేవ్ పరిస్థితి ఏమిటి? వాసుదేవ్ ఎలా పెరిగాడు? తల్లిని వెతకడానికి ఎలాంటి ప్రయత్నాలు చేశాడు? తల్లి ఆచూకీ కోసం ఎవరెవర్నీ కలిశాడు? వాసుదేవ్ లైఫ్‌లో అబ్బాస్ (టొవినో థామస్) పాత్ర ఏమిటి? తల్లి, కొడుకు ఎలా కలిశారు? అనే ప్రశ్నలకు సమాధానమే ఈ సినిమా కథ.

తల్లి, కొడుకుల రహస్య ప్రయాణం, ఐడెంటిటీ తెలియకుండా జాగ్రత్త పడటమనే అంశాలతో కథ చాలా స్లోగా సాగుతుంది. ఈ సినిమా సన్నివేశాల్లో డీటెయిలిటీ ఎక్కువ కావడంతో సినిమా కొంత డాక్యుమెంటరీ టచ్ అనిపిస్తుంది. కాకపోతే 70 ఏళ్ల వృద్ధురాలి క్యారెక్టర్ కథలోకి వచ్చిన తర్వాత కొంత ఫన్‌తో సాగడం ఫీల్‌గుడ్‌గా అనిపిస్తుంది. తల్లి, కొడుకులు విడిపోయిన తర్వాత స్టోరీలో ఎమోషన్స్, సెంటిమెంట్ అంశాలు ఎలివేట్ అయ్యేలా చిదంబరం సినిమాను తెరకెక్కించారు. టొవినో థామస్ అతిథి పాత్రలో కనిపించినప్పటికీ.. సినిమా కథకు అంతగా ఉపయోగపడేలా కనిపించదు. కాకపోతే భావోద్వేగంతో సాగే సినిమాగా ఓ హానెస్ట్ అటెంప్ట్ కనిపిస్తుంది. పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న సినిమాగా హృదయాలను టచ్ చేస్తుంది. ఈ సినిమాను కొంత ఓపికగా చూడాల్సిన పరిస్థితి ఉంటుంది.

నటీనటుల పెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. ఫర్జానా, ఆదిశేషన్ ఇద్దరు మాత్రమే సినిమాను నిలబెట్టారని చెప్పవచ్చు. వారు తమ పాత్రల్లో జీవించడంతో ప్రతీ సన్నివేశం బాగా పండింది. డిఫరెంట్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్‌ను ఫర్జానా చాలా సులభంగా, అలవోకగా పోషించారు. చిన్నవాడైనా పిల్లాడు తన వయసుకు మించిన పరిణతితో ఆకట్టుకొన్నారు. మిగితా పాత్రల్లో కనిపించిన వారు తమ క్యారెక్టర్ల డెప్త్ మేరకు ఫర్వాలేదనిపించారు. ఈ సినిమాకు ప్రధానంగా సినిమాటోగ్రఫి, మ్యూజిక్ పూర్తిస్థాయిలో సపోర్టుగా నిలిచాయి. బ్యాక్ గ్రౌండ్ స్కోరు సన్నివేశాలను ఎమోషనల్‌గా మార్చాయి. ఆటవీ ప్రాంతం, గ్రామీణ ప్రాంతంలో సాగే సినిమా కావడంతో పల్లె, అడవి అందాలను చక్కగా కెమెరాలో బంధించారు. సాధారణంగా భారీ బడ్జెట్ సినిమాలను రూపొందించే కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కే నారాయణ తొలి ప్రయత్నంగా కంటెంట్ ప్రధానమైన సినిమాతో రావడం కొంత ఆశ్చర్యం కలిగిస్తుంది. అయితే మంచి ఉన్నత నిర్మాణ విలువలతో ఈ సినిమాను అందించారు. చైల్డ్ డ్రామా, మదర్, సన్ రిలేషన్స్, సైకాలజీ సర్వైవల్ థ్రిల్లర్స్ చూడాలనుకొనే వారికి బాలన్: ది బాయ్ చక్కటి ఆప్షన్. కాకపోతే కొంత ఓపికగా చూస్తే మంచి అనుభూతి కలుగుతుంది.






PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com